# వర్షాభావ పరిస్థితులను తట్టుకునే విధంగా ప్రకృతి వ్యవసాయం

**- ప్రతి రెవెన్యూ గ్రామంలో 200 హెక్టార్లతో పంటల సాగుకు ప్రణాళిక - వ్యవసాయశాఖ ఏడీ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు -మోపిడిలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శన, సిబ్బందికి శిక్షణ**





అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు, సహజ పద్ధతిలో విత్తనాల గుళికలను తయారు చేసుకోవడంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావంవల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయాన్ని మూడు పద్ధతులను అనుసరించి చేపట్టేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని వ్యవసాయశాఖ ఉరవకొండ ఏడీ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు అన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో ప్రసాద్ అనే రైతు 12 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న చీని తోటను శుక్రవారం క్షేత్ర పరిశీలన చేసి రైతు సహాయ కేంద్రం, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ, ఏవో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను తట్టుకునే విధంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో కనీసం 200 హెక్టార్లతో ప్రకృతి వ్యవసాయం చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో 3 పద్ధతులు పీఎండీఎస్, అర్ధచంద్రాకారం, వ్యవసాయం నుంచి ఫలసాయ పంటలను సాగు చేయడంను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. పీఎండీఎస్ పద్ధతిలో రుతుపవనాల కంటే ముందుగానే విత్తనాలను భూమిలో చల్లడం లేదా గొర్రుతో విత్తనం వేయడం ద్వారా వర్షం వచ్చినపుడు అవి మొలకెత్తే అవకాశం ఉంటుందన్నారు. ఈ పద్ధతిలో ఆముదం, జొన్న, సద్ద, కంది, పెసలు, మినుములు, అలసంద లాంటి పంటలను సాగు చేసే అవకాశం ఉందన్నారు. విత్తనాలను బంకమట్టితో గుళికలుగా తయారుచేసి భూమిలో విత్తుకోవడం ద్వారా నీటి ఎద్దడిని తట్టుకొని మొలకెత్తి దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. అర్ధచంద్రాకార సాగు పద్ధతిలో వాలుగా ఉన్న నేలలో వాలుకు అడ్డంగా దున్నడం ద్వారా నీటిని భూమిలోకి ఇంకింపజేసే అవకాశం ఉందన్నారు. వాలుకు అడ్డంగా కందకాలు తయారుచేసి ఆ కందకాలలో విత్తనాలను వేసి సాగు చేసే పద్ధతి దీని ద్వారా భూమి క్షయాన్ని, నీటి వృథాను అరికట్టి పంటలకు తేమను నిల్వచేసి నీటి ఎద్దడిని తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయం నుంచి ఫలసాయ పంటల సాగు రైతు ఆదాయాన్ని పెంచే విధంగా పండ్ల తోటల పెంపకాలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.



రైతు ప్రసాద్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన కషాయాలను పరిశీలిస్తున్న దృశ్యం

## ఘనంగా మహాక్ష్మి వేడుకలు



అగళి ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రత్నగిరిలో వెలసినపురాతన కొల్హాపురి మహాలక్ష్మి జాతర వేడుకలు గత20 రోజులుగా జరుగుతున్నాయి. ప్రతి శుక్ర, మంగళవారం రోజు దేవికి విశేష పూజలు జరుగుతాయి. సంవత్సరకాలంగా మహిళల మొక్కుబడులను ఈజాతర సమయంలో తీర్చుకుంటారు. మహాలక్ష్మిని వివిధ రకాల పూలతో అలంకరించారు. ముఖ్యంగా మహిళాభక్తులు ఈజాతర సమయంలో గంగా పూజతోపాటు ప్రత్యేకంగా అమ్మకు హారతులను పడతారు. మహిళలే ప్రత్యేకంగా దేవాలయం ఆవరణలో చలువ పిండితో హారతిని తయారుచేసి గన్నేరు పూలతో అలంకరిస్తారు. వేపాకు గన్నేరు పూలు బియ్యం దానికే ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కుకొని దేవాలయం చుట్టూ మూడు ప్రదర్శన చేసిన అనంతరం వాటిని దేవాలయంపై వేస్తారు. పూజారులు తెల్లవారుజాము నుండి కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ మండేవారు అన్న వితరణ చేశారు.

## ఉరవకొండలో ఘనంగా సత్యసాయిబాబా ఆరాధన దినోత్సవం

**- అవతార ప్రకటన క్షేత్రంలో అష్టోత్తర పూజలు, భజన**

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

సత్యసాయిబాబా ఆరాధనోత్సవాన్ని శుక్రవారం సత్యసాయి సేవా సమితి పట్టణంలోని సత్యసాయి అవతార ప్రకటన క్షేత్రమైన ఉరవకొండలో ఘనంగా నిర్వహించింది. బాల సాయిబాబా విగ్రహానికి అష్టోత్తర శతనామావళి పూజ, మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం బాబాను కీర్తిస్తూ 100 నిమిషాలు భజన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి బాబాను దర్శించుకొని పూజలు, భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమతి ఉరవకొండ అధ్యక్షులు దాశెట్టి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



ధ్యాన మందిరంలో పూజలు నిర్వహించిన దృశ్యం

## తాగునీటి కోసం రాస్తారోకో నిర్వహించిన మహిళలు...!



తాగునీటి కోసం రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రజలు

ధర్మవరం, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

పట్టణంలోని 26వ వార్డులో గత 12 రోజులుగా తాగునీరు సరఫరా కాలేదని మహాత్మాగాంధీ కాలనీవాసులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు జే.వీ.రమణ, ఖాదర్ బాషాలు మాట్లాడుతూ... కాలనీలో 12 రోజులుగా తాగునీటి సమస్య ఉందని ప్రజలు కాలనీలో బోర్లుఏర్పాటుచేయాలని అనేకసార్లు సీపీఎంఆధ్వర్యంలో అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. దీంతో ప్రజలు విసుగెత్తి శుక్రవారం రోడ్డుపైకివచ్చి రాస్తారోకోనిర్వహించాల్సి వచ్చిందన్నారు. పట్టణంలో నాలుగు రోజులకొకసారివస్తాయని కాలనీకి 12రోజులవుతున్నతాగునీరు రావడంలేదని వారు మండిపడ్డారు. అసలే ఎండ తీవ్రత అధికంగా ఉందని కాలనీలోని బోరును మరమత్తుచేసి మోటారు బిగించాలని అదికారులను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాసులరెడ్డి, లక్ష్మీనారాయణ, బయన్న, దనలక్ష్మీ, శాంతమ్మ, సుమిమా కవిత తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు

వజ్రకరూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహిస్తున్న అధికారులు

దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు గ్రామాలే అని మండల తహసిల్దార్ నరేష్ కుమార్ అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం 1లో పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో సమూలమైన మార్పులను తీసుకొచ్చారని జనసేన మండల కన్వీనర్ చెన్నకేశవులు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామీణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా నగదు రహిత లావాదేవీలను నిర్వహించి పంచాయతీ ఆదాయాలలో అవకతవకలు లేకుండా చేయడం జరిగిందన్నారు. పొడిచెత్త తడి చెత్త ద్వారా ఆదాయాలను పంచాయతీలకు సమకూర్చడం జరుగుతుందన్నారు. పంచాయతీలు ఆదాయాన్ని సమకూర్చుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మరిన్ని సంస్కరణలు చూడనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లయ్య, సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభ దశలోనే గుర్తిస్తే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చు

**పిహెచ్సి ఎంపీహెచ్ఈఓ మనోహర్ బాబు**

కనగానపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ఎక్స్‌రే తీస్తున్న టీబీ సిబ్బంది

క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఆ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని పీహెచ్సి ఎంపీహెచ్వో మనోహర్ బాబు అన్నారు. మండల పరిధిలోని తూముచెర్ల గ్రామంలో శుక్రవారం మొబైల్ ఎక్స్ రే ద్వారా ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పీహెచ్సీ ఎం పి హెచ్ ఈవో మనోహర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో వందమంది పైగా ఎక్స్ రే తీయడం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రారంభ దశలోనే క్షయ వ్యాధికి సంబంధించి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సరైన చికిత్స పొందవచ్చునని గ్రామ ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, సిహెచ్ఓలు శ్వేత ,స్వాతి ,పావన, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, ఎస్. వాసు, క్షయ వ్యాధి విభాగం సూపర్వైజర్లు ఎరుకలప్ప, రహమత్ బాషా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజకు తరలిరండి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మడకశిర మండలం చందకచర్ల గ్రామం నందు ఈనెల 26 న ఆదివారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు అమరాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎం శివకుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని స్మృతి వనం నందు మండల స్మృతి వనం అధ్యక్షుడు ఉదుగురు శివకుమార్, స్మృతి వనంఉపాధ్యక్షుడు జయ కుమార్, స్మృతి వనం గౌరవాధ్యక్షుడు ఏ నారాయణ, అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి,ఎమ్మార్పీఎస్ నాయకులు కించప్ప, చెన్నప్ప, రిపోర్టర్ తిమ్మన్న, సిద్దేశ్వర, నరసింహమూర్తి తదితరుల సమక్షంలో పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జరిగే కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు మరియు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి అమరాపురం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న దళిత సోదర సోదరీమణులు అత్యధిక సంఖ్యలో చంద్రకచర్ల గ్రామానికి ఉదయం 10:30 గంటలకు జరిగే విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు.

## "ఉచిత ఇసుక పేరుతో దందా చేస్తే ఊచలు లెక్కపెట్టాల్సిందే"

**ట్రాక్టర్ ఓనర్లకు పరిగి ఎస్ఐ రవికుమార్ స్ట్రాంగ్ వార్నింగ్**

పరిగి ఏప్రిల్ 24(ప్రభాత వార్త)



ఇసుక రవాణా దారులను హెచ్చరిస్తున్న ఎస్ఐ రవికుమార్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉచిత ఇసుక పాలసీ"ని అడ్డం పెట్టుకుని కొందరు దారి తప్పుతుండడంతో పరిగి పోలీసులు సీరియస్ అయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లను పిలిపించి ఎస్ఐ రవికుమార్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ "ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కోసం ఉచిత ఇసుక ఇస్తోంది. కానీ కొందరు ఆ పేరుతో వ్యాపారం చేస్తున్నారు. లబ్ధిదారుల పేరు చెప్పి ట్రాక్టర్ల కొద్దీ ఇసుకను బ్లాక్‌లో అమ్మేస్తున్నారు. ఇక నుంచి అలాంటి ఆటలు సాగవు" అని ఎస్ఐ హెచ్చరించారు.

**అనుమతి తప్పనిసరి:** ఇసుక అవసరం ఉన్న లబ్ధిదారులు ముందుగా తమ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ వద్ద నుంచి రాతపూర్వక అనుమతి తీసుకోవాలి. ఆ అనుమతి పత్రం లేకుండా ఒక్క ట్రాక్టర్ కూడా నదిలోకి దిగడానికి వీల్లేదు.

**టైమింగ్ ఫిక్స్:** ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఇసుక లోడింగ్, అన్‌లోడింగ్‌కు అనుమతి. రాత్రి వేళ ఇసుక ట్రాక్టర్ రోడ్డుపై కనిపిస్తే సీజ్ చేస్తాం.

**లైసెన్స్ మస్ట్:** ఇసుక రవాణా చేసే ప్రతి ట్రాక్టర్ డ్రైవర్ దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలి. లైసెన్స్ లేకుండా నడిపితే కేసు నమోదు చేస్తాం.

**"చట్టం ముందు అందరూ సమానమే":** "పంచాయతీ సెక్రటరీ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే వాహనం సీజ్ చేయడంతో పాటు యజమాని, డ్రైవర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ప్రభుత్వ పాలసీని తప్పుదోవ పట్టిస్తే పీడీ యాక్ట్ ప్రయోగించడానికైనా వెనుకాడం" అని ఎస్ఐ రవికుమార్ స్పష్టం చేశారు.

**నిఘా పెంచాం:** మండలంలోని జయమంగళి నది పరివాహక ప్రాంతాల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## ప్రజా సమస్యలే లక్ష్యంగా పల్లెల్లో గ్రామసభ

**- పాల్గొన్న ఎంపిడిఒ కమలాబాయి, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి**

గోరంట్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



సమావేశంలో అధికారులు, పార్టీ నేతలు

జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా గోరంట్ల మేజర్ పంచాయతీ శిరగంవాండ్లపల్లిలో శుక్రవారం ఎంపిడిఒ కమలాబాయి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, కూరమాల జయరాం, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచులు ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, సింగిల్ విండో డైరెక్టర్ నబిరసూల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, శ్రీనివాసులు, పచ్చాఅశోక్, ఎస్సి,ఎస్టి మానిటరింగ్ సభ్యులు డి.ఉమాశంకర్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, దాసయ్య, వెంకటరాముడు, రామాంజి, వృషభ ,సుభాహన్, శ్రీశైలం శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే, మాథ్స్ టాలెంట్ టెస్ట్ సర్టిఫికెట్ల పంపిణీ

రొళ్ల ఏప్రిల్ 24( ప్రభాతవార్త):

మండలంలోనీ స్థానిక మురళి ఇంగ్లీష్ ప్రవేట్ పాఠశాల యందు శుక్రవారం యూ కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే మరియు గణితంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ జి.సన్న తిమప్ప, నేషనల్ మోటివేటర్ ఆరిఫ్ పాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ప్రేరణ కలిగించి వారి నుంచి కొన్ని యాక్టివిటీస్ చేయించారు. అలాగే గణితంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు.ఎల్ కేజీ నుండి 9వ తరగతి విద్యార్థులకు వార్షిక ఫలితాలు విడుదల చేశారు. విద్యార్థులకు ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ కార్డ్స్) అందజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సన్న తిమ్మప్ప మాట్లాడుతూ..రాబోవు 202627 నూతన విద్యా సంవత్సరం పాఠశాలను పూర్తిగా అన్ని సౌకర్యాలతో కలిగిన రెండున్నర ఎకరం నూతన క్యాంపస్ తో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించబోతున్నామని చెప్పారు. ఏవో యోగానంద మాట్లాడుతూ.. మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని విద్యార్థుల్లో మాథ్స్ పై పట్టు సాధించే విధంగా అన్ని రకాలుగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలి

**మండల ప్రత్యేక అధికారి పౌర సరఫరాల మేనేజర్ రాజు నాయక్**

తాడిమర్రి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



పనులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రాజు నాయక్

కరువు సీమలో వలసలను నివారించి పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారి మరియు పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాజు నాయక్ కూలీలకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన ఎంపీడీవో వెంకటరంగారావు, ఏ పీ ఓ అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి ఆత్మకూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ, నీటి సంరక్షణ పనులను పరిశీలించి కూలీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు అందాల్సిన వేతనాలను త్వరలో వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఉపాధి కూలీలను ఉద్దేశించి ఎంపీడీవో వెంకటరంగారావు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఉదయం వీలైనంత త్వరగా పనులకు హాజరుకావాలని అన్నారు. అనంతరం జాతీయ పంచాయతీ రాజ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి (ఎస్‌డబ్ల్యూపిసి) షెడ్ పనితీరును పరిశీలించారు.గ్రీన్ అంబాసిడర్స్‌తో చెత్తసేకరణ, నిర్వహణ,ఎరువుల తయారీగురించి వివరంగా తెలుసుకున్నారు.ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధిహామీ ,జలధార కార్యక్రమం ప్రగతి మీద సమీక్ష నిర్వహించారు.మండలాన్ని జిల్లాలో ఉన్నత స్థానంలో నిలపాలని ఏ ఈ హెచ్ ఎన్ ఎస్ ఎస్ శ్రీధర్ మరియు ఉపాధి సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శి రిజ్వానా, టెక్నికల్ అసిస్టెంట్లు అనురాధ, అరుణమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్లు ఈశ్వర్ తేజ, గణేష్, వెంకట్రామిరెడ్డి,తో పాటు మేట్లు , కూలీలు పాల్గొన్నారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ జాయింట్ ఎల్‌పిఎంలు నమోదు కాకూడదు

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

పుట్టపర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జె సి భరద్వాజ్

రీ సర్వే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాయింట్ ఎల్ పి ఎంలు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దీనివల్ల రైతులకు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ఆటంకం కలగకుండా ఉంటుందని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆధ్వర్యంలో రీసర్వే, విలేజ్ పోర్టింగ్, పట్టాదారు పాస్ బుక్ పంపిణీ అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతుకు సర్వే నోటీసులు సకాలంలో అందజేయాలనీ, గ్రామాల్లో టామ్ టామ్ వేయించడం ద్వారా రీసర్వేపై విస్తృత ప్రచారం కల్పించి రైతులను భాగస్వాములను చేయాలన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి శ్రీకర్, ఆర్‌డిఓలు, తహసీల్దార్లు, సర్వే ఇన్‌స్పెక్టర్లు, విలేజ్ సర్వేయర్లు ,విలేజ్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

## వైకాపా బిసి గళం జయప్రదం చేయాలి



వైకాపా బిసి గళం పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

బిసి వర్గాల అణిచివేతకు నిరసనగా వైకాపా ఆధ్వర్యంలో తలపెట్టిన బిసి గళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదలచేశారు. ఈనెల 26నఅనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో నిర్వహించనున్న బిసి గళం సమావేశానికి పెద్దఎత్తున బిసిలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు రంగనాయకులు, పవన్‌కుమార్, మండల కన్వీనర్ గంగరాజు, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, అన్వర్, హరినాథ్‌రెడ్డి, మల్లికార్జున, చెన్నాజీ, మురళి, అబ్దుల్, మాజీ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, వరదరాజులు, రమణ, నరేష్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నీటిపై ప్రజలకు అవగాహన

గుంతకల్లు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



నీటిపై కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్న ఏఈ హరికృష్ణ

మున్సిపాలిటీ నీళ్లు రంగు మారి వస్తున్నాయన్న ప్రజల ఫిర్యాదుల మేరకు శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు నీటిపై అవగాహన కల్పించారు. శుక్రవారం పాత గుంతకల్లు, అంకాలమ్మ దేవాలయంవీధి, మసీదు లైను తదితర ప్రాంతాల్లో ఏఈ హరికృష్ణ తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలసమక్షంలోనే వాటర్ క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. నీటిలో ఎలాంటిబాక్టీరియాకలవలేదని, ప్రజలు ఎలాంటిఆందోళన చెందకుండా నీటిని వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అమినిటీ కార్యదర్శి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉద్యోగుల అసంబద్ధ బదిలీలు రద్దు చేయాలి

**సమగ్రశిక్ష ఉద్యోగుల జేపీసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి**

బుక్కపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



సమగ్రశిక్ష ఫైనాన్స్ అధికారి ధనుంజయకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కేజీబీవీ మహిళా ఉద్యోగులను ఎటువంటి ప్రో సీడింగ్స్ లేకుండా ఉన్నఫలంగా ఈ నెలలో తప్పనిసరి బదిలీలు కావాలంటూ సమగ్రశిక్ష రాష్ట్ర పథక అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి డిమాండ్ చేశారు. ఏపి సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఏసి శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బుక్కపట్నం లోని జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు వి.ఓబిరెడ్డి మాట్లాడుతూ 22సంవత్సరాలుగా ఉద్యోగులు పనిచేస్తున్నా కూడా ఎటువంటి హెచ్ఆర్ పాలసీ, ఉద్యోగ భద్రత, ఇంటి అద్దె, ఎం టి ఎస్ , ఆరోగ్య భద్రత వేతనాలు పెంపు అమలు చేయకుండా రెగ్యులర్ ఉద్యోగుల మాదిరి తప్పనిసరి బదిలీ చేయడం మహిళా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులు గురి చేయడమే అన్నారు. కుటుంబ, ఆర్థిక పరమైన ఇబ్బందులు చాల ఉంటాయన్నారు. 8నెలల క్రితం అనగా సెప్టెంబర్ 2025వ నెలలోనే సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ రిక్వెస్ట్, మ్యూచువల్డ్ బదిలీలు జరిగాయని, అలాంటిది తిరిగి వెంటనే బదిలీలు చేయడం అన్యాయమన్నారు. ఒకే విద్యా సంవత్సరంలోనే 2సార్లు బదిలీలు జరపడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. కావున ప్రస్తుతం తప్పనిసరి బదిలీల స్థానంలో రిక్వెస్ట్, మ్యూచువల్ బదిలీలు మాత్రమే జరపాలని ఆలా కాకుండా తప్పనిసరి బదిలీలు జరిపితే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం సమగ్రశిక్ష కార్యాలయ ఫైనాన్స్ అధికారి ధనుంజయ కు వినతిపత్రం సమర్పించారు.

09ATP27_09ATP27.qxd 24-04-2026 PM 10:38 Page 1



## ఉయ్యూరులో జరిగే రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారులు వెంకటేష్, రంగారెడ్డి, బాలరంగయ్య

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి రంగారెడ్డి, కోశాధికారి బాలరంగయ్య

ఈనెల 25, 26, 27, 28 తేదీల్లో ఉయ్యూరు పట్టణంలో జరిగే ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి రంగారెడ్డి, కోశాధికారి బాలరంగయ్యకోరారు. పట్టణంలోని సీఐటీయూభవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరులసమావేశంలో వారుమాట్లాడారు. ఉయ్యూరులోని వీరమ్మతల్లి గుడిఆవరణంలో రైతులు వినియోగించే విత్తనాలు, ఎరువులు, పురుగులమందులు, కోత, పోతయాంత్రాలు, డ్రోన్లు, వ్యవసాయ పరికరాలతో 25నసాయంత్రం 5గంటలకు వ్యవసాయ ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుడితి రాజశేఖర్ ప్రారంభిస్తారన్నారు. మహా సభల సందర్భంగా నృత్య రూపకాలు, గేయాలు, వీధినాటకాలు, కళారూపాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. రైతులు, కౌలురైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా హుస్సేన్‌భాష, నవీన్‌బాబు

- నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త




నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హుస్సేన్‌భాష, నవీన్‌బాబు

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా హుస్సేన్‌భాష, నవీన్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో గురువారం సమాఖ్య నియోజకవర్గ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు కొట్రేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా హాజరైన సీపీఐ తాలుకా కార్యదర్శి చెన్నరాయుడు సమక్షంలో జరుగగా నూతన కమిటీను ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రఘు, మస్తాన్, మధు, సహాయ కార్యదర్శులుగా చందు, నాగరాజు, పండు, వేణు, కోశాధికారిగా అంజి, ఆహ్వానితులుగా నాగేంద్రనాయక్‌తోపాటు 23 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర ్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు హుస్సేన్‌భాష, నవీన్‌బాబు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ యువత సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

## ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న ప్రత్యేక అధికారి

అగళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



కూలీలకు అవగాహన కల్పిస్తున్న ప్రత్యేక అధికారి

ఉపాధి హామీ కూలీలకు మండల పరిధిలోని జిజి హల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఎంపీడీవో గంగాధర్, ఏపీవో మంజునాథ్ తో దితరులు గ్రామంలోకి వెళ్లి కూలీల ఇంటి వద్దకు చేరుకొని ఉపాధిహామీ పనులపై అవగాహనకల్పించారు. ప్రభుత్వం కూలీలకు అడిగినప్పుడు పనులు కల్పించడానికి సిద్ధంగా ఉందన్నారు. దీన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూడికతీత పనులు, లీడర్‌ఛానల్ పనులు ఉన్నాయని వాటినిచేసుకోవాలని అధికారులు సూచించారు. వేసవికాలం కావడంతో కూలీలు ఉదయం 6 గంటలకు వెళ్లి 10 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు రెడ్డి ప్రకాష్, పద్మ, ఏవో రాజేంద్రప్రసాద్, గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా పంచాయితీ రాజ్ దినోత్సవం

అగళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

అగళి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, డిప్యూటీఎంపీడీవోలురెడ్డి ప్రకాష్,పద్మ ఏవోరాజేంద్రప్రసాద్, పంచాయతీ రాజ్ సిబ్బంది సచివాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రత్యేకంగా వాహనాల తనికి

అగళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

అగళి మండలంలో జమేదార్ చంద్ర నాయక్ సిబ్బంది సాయంత్రం వేళలో వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఏమైనా ఈ వాహనాల్లో దొరుకుతాయనే కోణంలో వాహనాల తనికీ చేపట్టారు.

## రావుడి పంచాయితీలో గ్రామసభ

-గ్రామ సభలో ప్రత్యేక అధికారి

అగళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని రావుడి పంచాయితీలో పంచాయితీ గ్రామ సభను నిర్వహించారు. ఈసమావేశానికి పంచాయితీ సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారిగా ఎంఈఓ చంద్రశేఖర్-2ను నియమించారు. వారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈగ్రామసభలో పంచాయితీలోనెలకొన్న ఎస్సీ కాలనీలో నీటి సమస్యపై చర్చించారు. అదే విధంగా ఓవర్ హెడ్‌ట్యాంక్‌ను శుద్ధి చేయడం, నీటి పంపు దగ్గర స్టార్టర్ బాక్స్‌ను బిగించడం, అలాగే రోడ్లపైకి నీరు వదలరాదని, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి తొట్టెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సభలో తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బసవరాజు, పంచాయితీ కార్యదర్శి దస్తగిరి, విద్యాకమిటీ చైర్మన్ నరసింహరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



గ్రామ సభలో పాల్గొన్న ప్రత్యేక అధికారి

## డ్రైనేజీ,రోడ్ల సమస్యలపై దృష్టిసారించండి...!

ధర్మవరంలో డ్రైనేజీ,రోడ్ల సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు...!

అధికారులు వాటిపైనే దృష్టి పెట్టాలన్న పరిటాలశ్రీరామ్ సూచన...!



ప్రజాదర్బార్ లో ఆర్జీలను స్వీకరిస్తున్న పరిటాలశ్రీరామ్

ధర్మవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ధర్మవరంలో ఏ వార్డులో చూసినా డ్రైనేజీ, రోడ్ల సమస్యల పై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపైనే దృష్టిసారించాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అధికారులకు సూచించారు.స్థానిక ఎర్రగుంట టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పరిటాలశ్రీరామ్ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై ఆర్జీలుఇచ్చారు. పరిటాలశ్రీరామ్ ప్రతి ఒక్కరితో ఆ ప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను విన్నారు. వీటిలో ఎక్కువగా డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, నూతన రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలపై ఆర్జీలు వచ్చాయి. కొన్ని సమస్యలపై తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.త్వరలోనే కొత్తరేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లస్థలాలు ఇస్తారన్నారు. ప్రభుత్వం వీటిపై కసరస్తు చేస్తోందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. చిన్నచిన్న సమస్యలను స్థానికంగా సచివాలయంలోనే పరిష్కరించుకోవచ్చని, అక్కడ కూడా అర్జీలు ఇవ్వాలని ప్రజలకు పరిటాల శ్రీరామ్ సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు చింతలపల్లిమహేశ్ చౌదరి, పణికుమార్, రాళ్లపల్లిషరీప్, భీమనేని ప్రసాద్ నాయుడు, పురుషోత్తంగౌడ్, విజయసారధి, మేకలరామాంజినేయులు, జింకాపురుషోత్తం,కొత్త పేటఆది, నారాయణస్వామి,రామకృష్ణ పాల్గొన్నారు.

## ధర్మవరంలో రిచ్ కిడ్ ” సినిమా టీమ్ సందడి...!

హీరోను సన్మానించి, అభినందించిన చందు డాన్స్ స్టూడియో నిర్వాహకులు...!

ప్రేక్షకులతో కలిసి సినిమా వీక్షించిన మూవీ టీం...!




మూవీ టీం సన్మానిస్తున్న చందు డాన్స్ స్టూడియో నిర్వాహకులు

ధర్మవరం,ఏప్రిల్ 24,ప్రభాతవార్త

ప్రస్తుతం ధర్మవరం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న "రిచ్ కిడ్" సినిమాటీమ్ ఈరోజు రంగా సినీసెంట్రల్ థియేటర్‌ను సందర్శించి ప్రేక్షకులతో కలిసి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా చందు డాన్స్ స్టూడియో నిర్వాహకులు మూవీ టీం ను సన్మానించి,అభినందించారు. ఈ సందర్శన సందర్భంగా థియేటర్‌ప్రాంగణం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగింది. అభిమానులు, ప్రేక్షకులు టీమ్‌కు ఘన స్వాగతం పలుకుతూ తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో నిర్మాత మంజునాథ్ రెడ్డి, దర్శకులు షఫీ ఉల్లా మరియు అనిల్ దేరంగుల , అలాగే టీమ్ సభ్యులు పులివెందుల హరి , కో డైరెక్టర్ ఖాసీం , చిన్న , బాషా పాల్గొన్నారు. థియేటర్‌కు చేరుకున్న వెంటనే ప్రేక్షకులతో కలిసిన టీమ్, వారితో మాట్లాడి సినిమా గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సినిమా ప్రదర్శన సమయంలో ప్రేక్షకుల నుంచి వచ్చిన విజిల్స్, క్లాప్స్, హర్షధ్వానాలు థియేటర్‌ను మరింత ఉత్సాహంతో నింపాయి. ముఖ్యంగా యూత్ నుంచి వస్తున్న ఎనర్జిటిక్ రెస్పాన్స్, ఎమోషనల్ కనెక్ట్ టీమ్‌ను ఆకట్టుకుంది. సినిమా లోని కీలక సన్నివేశాలకు ప్రేక్షకులు ఇచ్చిన స్పందన, సినిమా ప్రభావాన్ని స్పష్టంగా చూపించింది.

## జాతీయ హాకీ అకాడమీకి ఎంపికైన ధర్మవరం క్రీడాకారిణి...!

ధర్మవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జాతీయ అకాడమికి ఎంపికైన ధర్మవరం క్రీడాకారిణి

ధర్మవరం పట్టణానికి చెందిన రమావత్వర్ష అనే హాకీ క్రీడాకారిణి స్పోర్ట్స్ అతారిటీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాజదాని లక్నోనగరంలో ఉన్న జాతీయ హాకీ అకాడమీకి ఎంపికైనట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్ బంధనాధం సూర్యప్రకాష్ తెలిపారు. సత్యసాయిజిల్లా హాకీ కోచ్ హుస్సేన్ వద్ద హాకీని అభ్యసించి ఇంత ఉన్నతస్థాయికి చేరుకుందని ఆయన తెలిపారు. దీంతో క్రీడాకారిణి ఎంపికపట్ల బంధనాధం సూర్యప్రకాష్ తోపాటు జిల్లా హాకీ అసోషియేషన్ గౌరవాధ్యక్షులు బండి వేణు గోపాల్, పల్లెంవేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు బీవీశ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉడుముల రాము గౌరీప్రసాద్,అస్లాం,ఊకా రాఘవేంద్ర, కోశాదికారి అంజన్న, జాయింట్ సెక్రెటరీ అరవిందగౌడ్ తదితరులు శుక్రవారం క్రీడామైదానంలో అబినందించారు.

## అంబేద్కర విగ్రహ ప్రహారీ దిమ్మెను ఢీ కొన్న లారీ...!

జరిమానా విధించిన పోలీసులు...!

ధర్మవరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



కళాజ్యోతి సర్కిలో అంబేద్కర్ విగ్రహదిమ్మె ద్వంసమైన దృశ్యం

పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహ ప్రహారీ దిమ్మెను శుక్రవారం తెల్లవారుజామున లారీ డ్రైవర్ ఢీ కొట్టి ధ్వంసం చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఈనెల 14వ తేదీన కళాజ్యోతిసర్కిల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పనులు చేసి సుందరీకరణగా నిర్మాణం చేశారని. అయితే ఏపీ 02 టీఈ 5148 నెంబ రుగల లారీ డ్రైవర్ మద్యంసేవించి నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో విగ్రహం ఒక వైపు దిమ్మె పూర్తిగా ద్వంసమైందని. ఈ ఘటన తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు వెంబడించి లారీ డ్రైవర్ ను పట్టుకుని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి జరిమానా విదించినట్టు సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## గ్రామస్థాయి సమస్యలు పరిష్కరించడానికి కరెంటోళ్ళ జనబాట

-విద్యుత్ ఏఈ సిద్దేశ్వర



కరెంట్ టోల్లజన బాటదృశ్యం

అమరాపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలోని ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాలలో కరెంటోల్ల జన బాట కార్యక్రమాన్ని అమరాపురం విద్యుత్ ఏఈ సిద్దేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడల తమ విద్యుత్ సిబ్బందితో కలిసి స్థానికంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారానికి ఏ ఈచొరవచూపారు. ఈ సందర్భంగా ఏఈమాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రం లోని ప్రతిగ్రామంలోనూ కరెంట్‌టోల్ల జలపాట కార్యక్రమాన్ని విద్యుత్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించా లని ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ప్రజల విద్యుత్ సమస్యల పట్ల స్పందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా విద్యుత్తు సక్రమంగా వాడడంతో పాటు తమ చెల్లించాల్సిన బిల్లులను కూడా సక్రమంగా చెల్లించి సంస్థకు తోడ్పాటు అందించాలని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు నడిగి తెలుసుకోవడంతో పాటు ట్రీ కటింగ్ వంటి కార్యక్రమాలను ఈ పర్యవేక్షణలో సిబ్బంది అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్, గోవిందరాజులు, లైన్మెన్లు అమరాపురం జయ కుమార్, అగ్రహారం మధు, లోకేష్ నవీన్ ,మహలింగప్ప, మహేష్ ,తిప్పేస్వామి, రాము, క్రాంతి , నాగరాజు, రాము తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ ప్రచారాన్ని బలోపేతం చేయండి

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

క్రైమ్ అగైనెస్ట్ వుమెన్ ప్రచారాన్ని బలోపేతం చేయుటకు పోలీస్ స్టేషన్‌లో బిలీలీరీలతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మహిళల భద్రత అవగాహన నిరోధక చర్యలపై ముఖ్యాంశాలు సమగ్రంగా చర్చించబడ్డాయి. అదనంగా స్త్రీ శక్తి పోర్టల్ పురోగతిని సమగ్రంగా సమీక్షించి దాని సమర్ధవంతమైన అమలు మరియు గ్రామీణ స్థాయిలో విస్తరణ కోసం అవసరమైన మార్గదర్శకాలు అందించబడినవి మహిళల పై నేరాలకు పాల్పడితే కటిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించం...!

ధర్మవరం ఏప్రిల్ 25,ప్రభాతవార్త




పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న పాలిటెక్నిక్ కళాశాలప్రిన్సిపల్,పాలిసెట్ జిల్లా అబ్జర్వర్

పట్టణంలోని శనివారం నిర్వహించే పాలిసెట్ పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించమని పాలిసెట్ జిల్లా అబ్జర్వర్ లక్ష్మీపతి, ధర్మవరం పట్టణ అబ్జర్వర్ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలో ఏర్పాటుచేసిన పాలిటెక్నిక్ కళాశాల, కెహెచ్ ప్రభుత్వ డిగ్రీకళాశాల, మోడల్స్కూల్, బీఎస్ఆర్ బాలుర, బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాలలు, శ్రీనివాస డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించే పరీక్షా కేంద్రాలనుపాలిసెట్ జిల్లా అబ్దర్వర్ లక్ష్మీపతి, ధర్మవరం పట్టణ అబ్జర్వర్ శ్రీనివాసులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేశాబాబులు శుక్రవారం పరిశీలించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 10గంటల నుంచి పరీక్ష హాలులోకి అనుమతిస్తామన్నారు. 11గంటల తరువాత ఒక్కనిమిషం ఆలస్యమైన అనుమతించమన్నారు. సమయానికి అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని వారు తెలిపారు.

## రెండు నెలల జీతాలు ఇప్పించండి సారూ...!

ధర్మవరం,ఏప్రిల్ 24,ప్రభాతవార్త



అకౌంట్ అసిస్టెంట్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేస్తున్నమీటర్ రీడర్స్

ధర్మవరం విద్యుత్ మీటర్ రీడర్స్ కు రావాల్సిన రెండు నెలల జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులతో కలిసి మీటర్ రీడర్స్ అకౌంట్ అసిస్టెంట్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు రవి కుమార్, విద్యుత్ మీటరీడర్స్ వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్ కుమార్ తదితరులు కలిసి ఆఫీసర్ ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. విద్యుత్ మీటర్ రీడర్ కు ఈపీఎఫ్, ఈఎస్ఐ సరిగ్గా కట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈఎస్ఐ ఐ కట్టనందు వల్ల ఆస్పత్రికి వెళ్లినప్పుడు వైద్య సేవలుఅందించలేదన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున విద్యుత్ మీటర్‌రీడర్స్ వల్ల చాలాఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే స్పందించి గత రెండు నెలల జీతాలు ఇప్పించాలని అకౌంట్ అసిస్టెంట్ ఆఫీసర్కు విన్నవించారు. మా సమస్యలు పరిష్కరించకపోతే మే 1వతేదీ పుట్టపర్తి ఎస్సీ కార్యాలయంలో నిరసన కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో విద్యుత్ మీటర్ రీడర్స్ సంఘం జిల్లా అద్యక్షులు దస్తగిరి, నాయకులు బాబావలి, శివ, రాజు, రెహమాన్ పాల్గొన్నారు.

## ఇస్లాపురంలో భక్తిశ్రద్ధలతో శ్రీసత్యసాయిబాబా వర్ధంతి

బాబా చిత్రపటాన్ని భజనలతో ఊరేగించిన భక్తులు

పెనుకొండ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



శ్రీ సత్యసాయిబాబా చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

పెనుకొండ పట్టణ పరిధిలోని ఇస్లాపురంలో శ్రీ సత్యసాయిబాబా 15వర్ధంతిను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం శ్రీ సత్యసాయిబాబా చిత్రపటాన్ని గ్రామ వీధులలో భజనలతో శ్రీసత్య సాయిని కీర్తిస్తూ బాబా చిత్రపటాన్ని భక్తులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ గీత హనుమంతు, భజన బృందం బోయ పోతన్న, సప్పులమ్మ ఆలయ అర్చకులు పోతన్న, మూర్తి, శ్రీహరి, వాటర్ మ్యాన్ అంజి, చెన్నమ్మ, లక్ష్మమ్మ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు.

## కన్నతల్లికి బర్త్ డే గిఫ్ట్‌గా... సేవల్లో డాక్టర్ శ్రావణ్

- ఘనంగా శ్రీమంజుల వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంజులమ్మ జన్మదిన వేడుకలు
- శానిటేషన్ వర్కర్లకు నూతన వస్త్రాల పంపిణీ... అనాధ యువతికి మంగళసూత్రం సాయంద్ధ



శానిటేషన్ వర్కర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గోరంట్ల మండలం కొండాపురం గ్రామపంచాయతీ చింతమానుపల్లి వద్ద ఉన్న శ్రీమంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంజులమ్మ జన్మదిన వేడుకలు ఆమె తనయుడు డాక్టర్ శ్రావణ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అభాగ్యులు, అనాథలు, వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలను ఆదరిస్తూ వారికి నేనున్నాను అని భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మంజులమ్మ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. మంజులమ్మ జన్మదిన వేడుకల సందర్భంగా గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో శానిటేషన్ వర్కర్లకు డాక్టర్ వినోద్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే గుమ్మయ్యగారిపల్లికి చెందిన తల్లిదండ్రులు లేని యువతికి వివాహం కోసం మంగళసూత్రం అందజేశారు. ఇక వృద్ధాశ్రమం కదిరి-హిందూపురం ప్రధాన రహదారిపై ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. అదేవిధంగా గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వేసవికాలం పూర్తయ్యేంతవరకు కొనసాగిస్తామని డాక్టర్ శ్రావణ్ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మంజులమ్మ, డాక్టర్ శ్రావణ్‌ను గోరంట్ల మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## కంటి వైద్య శిబిరంలో... వృద్ధురాలికి కంటి అద్దాలు పంపిణీ

- అందజేసిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ దేవిరాజుస్వామి



వృద్ధురాలికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన మారెమ్మ దేవాలయంలో ప్రతి మంగళవారం, శుక్రవారం గోపూజ, అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవాలయానికి మడకశిర మండలం గోవిందపురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే వృద్ధురాలు వచ్చి తాను కంటి చూపుతో ఇబ్బంది పడుతున్నానని, తనకు ఎవరూ లేరని కంటి అద్దాలు కావాలని మారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజుస్వామికి విన్నవించింది. దీంతో వెంటనే స్పందించిన దేవిరాజుస్వామి గోరంట్ల పట్టణంలోని అరోమా కంటి ఆసుపత్రిలో వృద్ధురాలికి కంటి పరీక్షలు చేయించి శ్రీమారేమ్మదేవి ట్రస్ట్ సహకారంతో కంటి అద్దాలు అందజేశారు. అలాగే శుక్రవారం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవరాజుస్వామి, ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, పుటక శంకర, సాయినాథ్‌రెడ్డి, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా కురబ సంఘం నూతన కమిటీ ఎంపిక

అధ్యక్షులు రోద్దం మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ కోశాధికారి గోరంట్ల శ్రీనివాసులు



జిల్లా కురబసంఘం నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

పెనుకొండ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



జిల్లా అధ్యక్షులు అశ్వర్థ నారాయణ



కోశాధికారి గోరంట్ల శ్రీనివాసులు

శ్రీ సత్యసాయి జిల్లా కురుబ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రోద్దం మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, కోశాధికారి గోరంట్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.శుక్రవారం పెనుకొండ పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథిగృహం నందు శ్రీసత్యసాయి జిల్లా కురుబ సంఘం సమావేశం మాజీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా కురుబ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కురుబ సంఘం అధ్యక్షులుగా రోద్దం మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, గౌరవ అధ్యక్షులు సోమందపల్లి గంగాధరప్ప, ప్రధాన కార్యదర్శి పుట్టపర్తి శివానంద, జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా దేవానంద్, కార్యదర్శులు పుట్టపర్తి కేసాని ఆదినారాయణ, ఊటుకూరు మంజు, రాప్తాడు కాటమయ్య, కోశాధికారిగా గోరంట్ల శ్రీనివాసులు, సలహాదారుడుగా గోవింద గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సానిపల్లి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా రవీంద్ర, శంకరప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సమావేశానికి హాజరైన కురుబ కులస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అస్వర్థనారాయణ మాట్లాడుతూ జిల్లా కురుబ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని,వర్గ బేధాలు లేకుండా చూస్తానని, కురుబల సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి, ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రాజకీయాలకతీతంగా అందరిని కలుపుకొని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

